VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

విశాలాంధ్ర

పుటలు 4 వెలలు 6 నయాపైసలు రిజిష్టరునెం. 193

సంపుటి 8] విజయవాడ • 24 జూలై 1959 • శుక్రవారం [సంచిక 105

GOVT OF ANDHRA PRADESH NEWS PAPER REPORTS FILE COPY

నల్లగొండ జిల్లాలో సహకార ఉద్యమాభివృద్ధికి రు 5 లక్షల కేటాయింపు

హైదరాబాద్, జూలై 22

నల్లగొండ జిల్లాలో 1959-60 లో సహకార ఉద్యమాభివృద్ధికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 5 లక్షల 12 వేల కేటాయించింది

విద్యలో భాగంగా సమాజ వికాస కేంద్రాల, సహకార విధానాల అధ్యయనం

మైసూర్, జూలై 28

సమాజ వికాస కేంద్రాలు, సహకార విధానం గురించిన అధ్యయనం విద్యావిధానంలో ఒక భాగం కావాలనీ, అన్నదే యువజనులలో ఈ ఉద్యమాల గురించి ఆసక్తి పెంపొందిస్తుందనీ ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వి టి కృష్ణమాచారి నేడిక్కడ సమాజ వికాస కేంద్రాల జాతీయోత్సవ సభను ప్రారంభిస్తూ అన్నారు.

'కేరళ ప్రత్యక్షచర్య తిరుగుబాట్లకు, అరాచకానికి నాంది ప్రస్తావనే

ఎన్నికల్లో ఓడిపోయిన దుగ్ధతో ఇట్టి ఉద్యమం తలపెట్టడం అక్రమమని 61 మంది ఒరిస్సా హైకోర్టు న్యాయవాదుల ప్రకటన

కటక్, జూలై 22

చట్టరీత్యా అధికారంలోకి వచ్చిన కేరళ ప్రభుత్వాన్ని ప్రత్యక్షచర్యద్వారా పడదోయడానికి చేసేయత్నం, దేశంలో, ఆ తరువాత, తిరుగుబాట్లకు, అరాచకానికి నాంది ప్రస్తావన అవుతుందని ఒరిస్సా హైకోర్టు న్యాయవాదులు 61 మంది నేడు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఈ ప్రకటనను అడ్వొకేట్ శ్రీ పాణి. కానుంగో నేడు పత్రికల వారికి విడుదల చేశారు. శ్రీ కానుంగో పూరీ జిల్లా జడ్జి, ఒరిస్సా స్వతంత్ర పార్టీ కార్యకర్తసభ్యుడు ఈ సంయుక్త ప్రకటనను నేటి రాత్రి రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి, కేరళ ముఖ్యమంత్రికి పంపిస్తారని ఆయన తెలియజేశారు

ప్రకటనలో వారిలా తెలియజేశారు

"పరిస్థితి ఏ పరిస్థితిలోనైనా, ఏ చట్టానికి వ్యతిరేకంగానైనా ఆందోళన చేయడానికి స్వేచ్ఛకలిగి ఉన్నాయి ప్రజల యిబ్బందులను తొలగించే నిమిత్తం ఆందోళన చేయవచ్చు. కాని ఎన్నికలలో ఓడిపోయామనే దుగ్ధతో మాత్రం ప్రత్యక్షచర్య ప్రారంభించితే అది ప్రజాస్వామిక విధానంలోని ప్రాథమిక సూత్రాలను బాహాటంగా, పిచ్చుల విడిగా, వ్యతిరేకించడమే అవుతుంది.

చట్టరీత్యా ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని పడదోయాలనే ఉద్దేశ్యం లో పలు పెట్టుకొని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కేరళ ప్రతిపక్షాల హింసాకాండకు పూనుకోగా, ప్రజా పెల్లుబడి తోడ్పడ ప్రజాతంత్ర విరుద్ధ పద్ధతులను అవలంబిస్తే అది ప్రజాస్వామ్యాన్ని బలిచేయడమే అవుతుంది.

అందుచే అటువంటి ప్రత్యక్ష ఉద్యమాన్ని నిరసించాలి. అధికారంలో ఉండే పార్టీ అయిదు సంవత్సరాల గడువు ముగిసేవరకు పరిపాలన చేయనివ్వాలి"

కేరళ ప్రతిపక్షాల దుశ్చర్యలు

ఒక పౌరుని ఆహుతి

త్రిచూర్, జూలై 22

కేరళ ప్రతిపక్షాలకు చెందిన వాలంటీర్లు కత్తితో పొడిచి గాయపడ్డ శ్రీ పైలప్పన్ నేడు ఆస్పత్రిలో చనిపోయారు ఈయనను జూలై 18 న జిల్లా ఆస్పత్రిలో చేర్చారు ఆయనతో పాటు మరో యిద్దరు వ్యక్తుల్ని కూడా కత్తులతో పొడిచి గాయపరిచారు కేరళ పోలీసులు రిజిస్టరు చేశారు.

పశ్చిమ రాజ్యాల ధోరణి శాంతికి ప్రమాదకరం

గోముల్కా, క్రుశ్చేవ్ ల సంయుక్త హెచ్చరిక

వార్సా, జూలై 22

"అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశంలో పశ్చిమ రాజ్యాల ప్రభుత్వాలు అనుసరిస్తూన్న వైఖరి, పరిస్థితి మరింత విషమించేందుకు దారితీయవచ్చును. ఇది యూరప్ శాంతికి ఎంతైనా ప్రమాదభరితం" అని సోవియట్ ప్రధాని, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అయిన నికితా క్రుశ్చేవ్, పోలెండు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అయిన వ్లాడిస్లావ్ గోముల్కా నేడు వార్సాలో ఒక సంయుక్త ప్రకటనచేస్తూ హెచ్చరించారు.

ఈ సంయుక్త ప్రకటన పోలెండు జాతీయ విముక్తి దినోత్సవంనాడు వెలువడింది.

ఆ ప్రకటనలో ఇద్దరు నాయకులూ ఇంకా ఇలా అన్నారు

"అంతర్జాతీయ ఉత్రిక్తత తగ్గుముఖం పట్టి శిఖరాగ్ర సమావేశం తప్పకుండా దోహదకరం కాగలదు.

"జర్మన్ ప్రజా రిపబ్లిక్ (తూర్పు జర్మనీ), తదితర సోషలిస్టుదేశాలు ఎంతో సహకారాన్ని కలుపుకున్నాయి అయినప్పటికీ, పడమటి బెర్లిన్‌తో పశ్చిమ రాజ్యాల ఆక్రమణ ఇంకా కొనసాగడం అనే అసహజ పరిస్థితి అంతరాయంగా ఉన్నట్లయితే, అప్పుడు, పడమటి బెర్లిన్‌లోని ఆ అసహజ పరిస్థితిని అంత మొందించేందుకు, తమపార్శ్వభూధికారాలపరిధిలో తూర్పు జర్మనీ తీసుకోగల చర్యలను పోలెండూ, సోవియటూ పూర్తిగా బలపరచగలవు"

కేరళకు బెంగాల్ కాంగ్రెస్ ప్రతినిధివర్గం

కలకత్తా, జూలై 22

కేరళ పరిస్థితుల పరిశీలనకు పశ్చిమ బెంగాల్‌నుండి ముగ్గురు సభ్యులతో ఒక ప్రతినిధివర్గాన్ని పంపిస్తున్నట్లు ప్రకటించింది కాంగ్రెస్ సంఘం ప్రదేశ్. వీరు ఒక వారంలో అక్కడ పర్యటన జరుపుతారు.

అస్సాం సరిహద్దుల్లో పాక్ సైన్యసమీకరణ

సరిహద్దు పొడుగునా అనేక ప్రాంతాలలో కందకాలు త్రవ్వకం

షిల్లాంగ్, జూలై 22

భారతప్రాంతంలోని ద్వాకీకి ఎదురుగా తూర్పుపాకిస్తాన్ సరిహద్దు పొడవునా పాక్ సైన్యాలు దురాక్రమణ సన్నాహాలుచేస్తూన్నారని, అధికారవర్గాల ద్వారా ఇక్కడకు అందినసమాచారాన్నిబట్టి తెలుస్తుంది.

భారత సరిహద్దుల్లోని జప్లాంగ్ దిక్కుగా పాక్ సాయుధ దళాలు ఆయుధ సామగ్రిని కదిలిస్తూన్నట్లు కేంద్రీకరిస్తున్నట్లుకూడా తెలియవచ్చింది

బకు రిలాదద్ద కొత్తగా కందకాలు, గస్తీకేంద్రాలు నిర్మిస్తున్నారనీ, ఆయుధ సామగ్రి, మందుగుండు సరఫరాకు వీలుగానే వాటిని నిర్మిస్తున్నారనీ తెలుస్తుంది

తేలికరకం మర తుపాకులతోను, తుపాకులతోను సరిహద్దులోని అనేక భారతీయ గ్రామాలపై కాల్పులుజరుపుతున్నారు

మాస్కోకు అమెరికా ఉపాధ్యక్షునిపయనం

రష్యా నాయకులతో చర్చలకు సంసిద్ధత

వాషింగ్టన్, జూలై 21

అమెరికా ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ఈవేళ రాత్రి విమానంలో ఇక్కడనుండి మాస్కోకు బయలుదేరారు.

ఆయనతోపాటు ఆయన భార్య, కనీసం మరో పదిమంది అధికారులుకూడా ప్రయాణం చేస్తున్నారు.

వీరు రేపు మధ్యాహ్నం మాస్కో చేరతారు మరుసటిరోజు శుక్రవారం మాస్కోలో అమెరికా జాతీయ ప్రదర్శనానికి నిక్సన్ ప్రారంభోత్సవం చేస్తారు

నిక్సన్ పరివారంగా సోవియటులో పదిరోజు అంటారు లెనిన్‌గ్రాడ్ నగరాన్ని, సైబీరియా ప్రాంతంలో కొన్నిచోట్లను సందర్శిస్తారు.

వాషింగ్టన్ విమానాశ్రయంనుండి బయలుదేరేముందు నిక్సన్ విమానాశ్రయంలో మాట్లాడుతూ ఇలా అన్నారు

నాయకులతో కూడుకున్న శాంతిని సాధించేందుకు అధ్యక్షులు ఐసెన్‌హోవర్ అనుసరిస్తూన్న విధానాన్ని అమెరికా ప్రజలు యావత్తూ బలపరుస్తున్నారని సోవియట్ నాయకులకు నమ్మకం కలుగుతున్నాను.

సోవియటు, అమెరికాదేశాల మధ్య ప్రధానమైన విభేదాలు కొన్ని ఉన్నాయి.

ఉభయదేశాల మధ్యనున్న సమస్యలను గురించి సోవియట్ నాయకులతో చర్చించేందుకూ, వాటినిగురించి అమెరికా అభిప్రాయాలను వివరించేందుకూ నేను సిద్ధంగా ఉన్నాను

సోవియట్ నాయకులతో చర్చలలో నిర్మొహమాటంగా మాట్లాడదలచుకున్నాను.

కేరళలో 'అహింసావాదుల' కృత్యాలు!



జూలై 2 వ తేదీ రాత్రి తగులబెట్టిన పజంగాడన్ ఎల్. పి ఎస్ స్కూలు.

కేరళలో నేడు ప్రతిపక్షాలు జరుపుతున్న అనేక భీభత్స కార్యక్రమాలకు మచ్చుతునక!

పశుప్రవృత్తికి నిదర్శనం

హోనాయ్, జూలై 22

ఇటీలలో వైదాకోనికొంత మంది అమెరికన్లు ఒక వియత్నాం కుటుంబ పట్ల కుక్రవృత్తితో వ్యవహరించి, ఆమెను తీవ్రంగా చెరిగిట్లు వైదాక్ పత్రికలు తెలుపుతున్నాయి

ఈమెపేర సూయెన్ వైయూనెక్ వయస్సు 29 సంవత్సరాలు ఈమె ఒక సినిమాకువెళ్లి వస్తూండగా ఈ దుర్ఘటన జరిగింది ఈమె ఒక గొందిలోనుంచి వస్తూండగా ఆ అమెరికన్లు పట్టుకుని దగ్గరలోవేస్తున్న ఒక భవనంలోకి ఈడ్చారనీ ఈ దుష్టులు పిల్లను విపరీతంగా చెరిచారు తర్వాత ఆమె పారిపోతూండగా బట్టలు చిరిగిపోయాయి వెంటనే ఒక అమెరికన్ ఆమెను వెంబడించి, కాళ్లతో రెండుపోట్లు పొడిచాడు వెంటనే ఆమె పడిపోయింది శరీరంలో రక్తం మడుగులయింది ఆ అమెరికన్ దుండగుల్ని కఠినంగా శిక్షించవలసిందిగా దక్షిణ వియత్నాం పౌరులు ఏకగ్రీవంతో ఆందోళన చేస్తున్నారు.

(కరస్పాండెంట్)

మిడ్నపూర్ జిల్లాలో 350 మంది అరెస్టు

పశ్చిమ బెంగాల్ ఆహార విధానానికి అసమ్మతిగా ప్రదర్శనలు జరిపినందుకు

కలకత్తా, జూలై 21

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆహార విధానానికి వ్యతిరేకంగా నిన్న మిడ్నపూర్ జిల్లాలో పెద్దఎత్తున ప్రదర్శనలు జరిగాయి. పోలీసులు 350 మంది ప్రదర్శకులను అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో చాలమంది మహిళలుకూడా వున్నారు.

గుడ్‌లూనూ, తదితర సబ్‌డివిజనల్ కట్టణాల్లోనూ కోర్టులముందు బ్లాక్ డెవలప్‌మెంటు కార్యాలయాల ముందుప్రదర్శనలు జరిగాయి జిల్లాలోని అనేకప్రాంతాలలోనూ ఇదేవిధమైన ప్రదర్శనలు జరిగాయి ప్రభుత్వ ఆహార విధానాన్ని నిరసిస్తూ ప్రదర్శకులు పెద్దపెట్టున నినాదాలు యిచ్చారు.

అరెస్టయినవారిపై కేసులు పెట్టి ఒక్కొక్కరికి రు 10 లు నుండి రు 20 లు వరకూ జరిమానాలు విధించారు. జరిమానా చెల్లించకపోతే, నెలరోజులు జైలు శిక్ష అనుభవించాలన్నారు.

జరిమానాలు చెల్లించ నిరాకరించటంతో అందరినీ జైలుకు పంపారు.

కేంద్రం వైఖరి నిరసిస్తూ కడపలో ఊరేగింపు, సభ

కడప, జూలై 22

తుండపోగగా వర్షం కురుస్తున్నప్పటికీ, నిన్న ఇక్కడ జరిగిన కేరళ దినోత్సవ సందర్భంలో వేయి మందికిపైగా పట్టణ ముఖ్యవీధుల్లో "కేరళలో కేంద్రజోక్యం కూడదు," "నంబూద్రిపాద్ జిందాబాద్" మొదలగు నినాదాలతో ఊరేగింపు జరిపారు. ఊరేగింపులో స్త్రీలుకూడా పాల్గొన్నారు. తరువాత రాత్రి 8 గంటలకు 8 వేల మందితో బహిరంగసభ జరిగింది.

సభకు శ్రీ అల్లాబక్షరెడ్డి అధ్యక్షత వహించారు ఆంధ్ర విద్యార్థిసంఘ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి, కడపజిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కేశవరామిరెడ్డి ఉపన్యసించారు. కేరళలో ప్రతిపక్షాలు పాల్గొన్న ప్రత్యక్ష కార్యక్రమాలకు నిరసన తెలుపుతూను, కేరళలోఅన్ని పక్షాలవారు కలసి సంప్రతింపులు జరిపేలా కృషి చేయవలసిందని ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తిచేస్తూను, సభ ఆమోదించింది.

కేరళ సమస్యపై ఢిల్లీలో సంభాషణలు

న్యూఢిల్లీ, జూలై 2

ప్రధాని నెహ్రూ నేడు హోంశాఖ మంత్రి శ్రీ పంత్‌తో కలుసుకొని కేరళ సమస్య చర్చించారు కేరళప్రతిపక్ష నాయకులతో తాను జరిపిన సంభాషణ గురించి శ్రీ నెహ్రూ శ్రీ పంత్‌కు వివరించినట్లు తెలుస్తుంది.

ఒక్క రూపాయలో హైదరాబాద్ పారిపెక్నిక్ రాఫిల్ టికెట్టుకొని

85,000 రూపాయలు గెలువండి

శ్రీ ఎ కాశేశ్వరరావు అధ్యక్షతన బహు ప్రజాసమక్షమున 15-8-59 తేదీన హైదరాబాదు పట్టణమున నిజాం కళాశాల ఆవరణమునందు లాటరీ తీయబడును

టిక్కెట్లు 27-7-59 తేదీవరకుమాత్రమే అమ్మబడును

టిక్కెట్టు ఒకటికి ఒక్కరూపాయి ప్రకారమున్నూ పోస్టేజీకి అదనముగా 0-15 నయాపైసలున్నూ పంపుచూ వారి పూర్తి అడ్రసులను తెలిపిన యెడల టిక్కెట్లు పోస్టుద్వారా పంపబడును M O లు 27-7-59 వరకు తీసుకొనబడును

అడ్రసు వి శివనాగిరెడ్డి, ఏజంటు, C/o రాఖీ కమిటీ, స్టోన్ హౌస్, సాయిఫాబాద్, హైద్రాబాద్-4

GOOD JOBS WITH GOVT HELP

మద్రాసు, తిరుచ్చి మధుర విజయవాడలలో ప్రభుత్వ సహాయంగల పరిశ్రమలలో మొదటి నెలకు రు 100 న్నూ అటుపైన 6 యేండ్లలోగా రు. 300 లేక అంతకు పైగా సంపాదించగలరు. 3 నెలల సాంకేతిక శిక్షణ ప్రభుత్వ పరీక్షలు తేలు ఎస్ ఎస్ ఎల్ సి చదివినవారు (పరీక్ష అయినవారు లేక తప్పినవారు) చేర్చుకొనబడుదురు ఉద్యోగము ఇతరు ఈ శిక్షణ - ఉద్యోగము కలిసిన విధానము వలన ప్రభుత్వ సహాయం గలదు మద్రాసు, మధుర, విజయవాడలందు శిక్షణ ఇవ్వబడును మీకు ప్రభుత్వంలో సుమస్తాలు. పాఠశాలలోని ఉపాధ్యాయులు వగైరాలకంటే మంచి అర్హత అవకాశములు గలవు

THE WORK OF THIS COLLEGE IS HIGHLY APPRECIATED BY MINISTERS & CHIEF ENGINEERS

ప్రాస్పెక్టస్ - దరఖాస్తుపారము వెల ఒక రూపాయి. స్వయంగా లేక మనియార్డరు ద్వారా చెల్లించి, పొందవచ్చును మీ పేరు, అడ్రసు, పెద్ద అక్షరాలతో ఎం ఓ. కూపనులో వ్రాయవలెను మీకు ఇంగ్లీషు, అరవం, లేక తెలుగు భాషలో యే భాషలో ప్రాస్పెక్టస్ కావలెనో వ్రాయవలెను వివరములకు

Principal, MADRAS COLLEGE OF ENGINEERING, (Post Box No 2707)
97 Swamy Naicken Street, Chintadripet, MADRAS-2

13 శుక్రవారం

ప్రసాద్ ఆర్టు పిక్చర్సువారి

త్రిలోకం

నవయుగ రిలీజ్

రచన కాళీపట్నం రామారావు
దర్శకత్వం పి. పుల్లయ్య

విశాలాంధ్ర

శుక్రవారం 24-7-1959

ప్రమాదాన్ని ఎదిరించండి!

కేరళలో కేంద్రం జోక్యం కలిగించుకోక తప్పదనే అభిప్రాయం కలిగించడానికి రోజూ ఢిల్లీనుండి పత్రికా వార్తలు ముమ్మరంగా వస్తున్నాయి కాని ఆ జోక్యం ఎటూ జరిగిపోయేదేనని భావించి ప్రజలు ఉదాసీనత వహించడం ప్రమాదకరం.

ప్రజాస్వామిక శక్తుల అపార అండదండల నాధారం చేసుకొంటే కేరళలో కమ్యూనిస్టు మంత్రివర్గం ఏర్పడ్డది. కేంద్రం దయాదాక్షిణ్యాలమీదఆయితే అసలు అటువంటి ప్రభుత్వం నెలకొనేదేగాదు

దేశంలో పాలకవర్గపార్టీగా వున్న కాంగ్రెసు పార్టీ "న్యాయానికీ, తీర్పులకూ కేరళ ప్రభుత్వ మనుగడ విషయం వదలితే, ఆ ప్రభుత్వం యీనాడుగాదు ఏనాడో అంతరించి వుండేది. ఆ పార్టీనాయకత్వాన నడుస్తున్న కేంద్ర ప్రభుత్వ జోక్యం ఇంతకు ముందెప్పుడో జరిగిపోయి వుండేది

అవకాశం వచ్చినప్పుడల్లా జోక్యం కలిగించుకుందామనే ప్రయత్నాలు గతంలో అనేకసార్లు జరిగాయి.

విద్యాసంస్కరణబిల్లుకు వ్యతిరేకంగా చెలరేగిన ఆందోళనను ఆధారం చేసుకొని జోక్యం చేసుకోవాలని 1957 లో కేంద్రం ప్రయత్నించింది. 1958 లో కాంగ్రెసు కార్యవర్గం అఖిలభారత కాంగ్రెసుకమిటీలు కేరళ ప్రభుత్వాన్ని ఖండిస్తూ తీర్మానాలు చేశాయి. దేశవ్యాపితంగా కమ్యూనిస్టుమంత్రివర్గంపై దుష్ప్రచారం చేయడానికి పిలుపిచ్చాయి. ప్రజాస్వామికశక్తులు ఏమరపాటుగా నున్నట్లయితే యిప్పుడు ప్రతిపాదించబడుతున్న జోక్యం అప్పుడే జరిగిపోయేది.

పైకి ఎన్ని తుష్ణీభావాలు పలికినా యీ సంవత్సరం కేరళ ప్రతిపక్షాలవారు తలపెట్టిన విధ్వంస కార్యక్రమ ప్రారంభానికి అవకాశమూ, ఆదరణ యిచ్చినది కాంగ్రెసు నాయకత్వమే ఆ విధ్వంస కార్యక్రమాన్ని దేశమంతా ఖండించడంతో మరొక దిక్కుకు ముఖం దాటువేసి ఎన్నికల వినాదాన్ని కాంగ్రెసు నాయకత్వం ముందుకు తెచ్చింది. ఆ రూపంలో తన జోక్యానికి ఆమోదముద్ర పొందాలని కాంగ్రెసు నాయకత్వం ఆశించింది. శాంతిదూతలుగా కేరళ వెళ్లివచ్చిన కాంగ్రెసు పెద్దలందరు - ప్రధానమంత్రితో సహా - ప్రజల ఏ యితి బాధలూ సంబంధం లేకుండా జరుగుతున్న విధ్వంస కార్యక్రమానికి ప్రజా వెల్లువఅని నానుకుణంచేసి తమ పలుకుబడిని దుర్వినియోగం చేశారు ఆ విధ్వంస కార్యక్రమం మరింతగా అభివృద్ధిగావలసి కేంద్రం జోక్యం కలిగించుకోవడానికి అవకాశాలు లెక్కువగా ఏర్పడరాయనే ఆశతో ఆస్కారం కలిగించారు.

ఇంతవరకు కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం నిలబడి వున్నదంటే అందుకు ఆ ప్రభుత్వం వెనకనున్న ప్రజాబలంకారణం. ఆ ప్రభుత్వ వైఖరిలో గల రాజకీయ, నైతికబలం కారణం కమ్యూనిస్టుపార్టీతో ఏకీభవించినా, ఏకీభవించకపోయినా కేరళప్రభుత్వ రక్షణరమస్యను రాజ్యాంగచట్ట రక్షణసమస్యగాను, ప్రజాస్వామిక రక్షణ సమస్యగాను భావించి విజ్ఞత, దూరదృష్టి కలిగిన ప్రముఖులు, పత్రికలు తాము ఏ పార్టీకి చెందినా ఎలుగెత్తి, కేరళ సమస్యపై కాంగ్రెసు నాయకత్వాన్ని మందలించడం కారణం

ఆవిధంగా న్యాయాన్ని నిలబెట్టిన ప్రజాస్వామిక శక్తులు యిప్పుడు ఆ న్యాయాన్ని జారవిడువజాలవు కేరళలో కేంద్రం జోక్యం కలిగించుకునే ప్రమాదకర సూచనలు ఎక్కువగా వస్తున్న మాట వాస్తవం కనుకనే ఉపన్యసించి పూసుకు నేందుకు యిది సమయం గాదు. కేంద్రం ఎటూ జోక్యం కలిగించుకుంటుందనే భావానికి తావివ్వనూకూడదు ప్రమాదం జాస్తి అయింది కనుక నేవెక్కువమెలకువ ప్రదర్శించడం అవసరం. ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని కోరుకునే పీడిత ప్రజలు, ఆ న్యాయాన్ని శాంతియుతంగా పార్లమెంటరీ ప్రజాస్వామికపద్ధతిని సాధించుకుందామని ఆశించే ప్రజాస్వామిక శక్తులు మరింతగా మేల్కొనాలి కేరళ సమస్యలో కేంద్రం జోక్యం వినాశకరమని ఎలుగెత్తి చాటాలి గతంలోవలె నేడూ అటువంటి దుష్ప్రయత్నాలను ఓడించడానికి ముందుకు రావాలి.

'కేంద్రంజోక్యం' అనేదుర్గాన్ని ఎల్లరూ ఎదిరించండి

గుంటూరు సభలో శ్రీ బసవపున్నయ్య ప్రసంగం

గుంటూరు, జూలై 22

"రానున్న రెండు వారాల్లోనూ మనదేశంలో జరుగబోయే ఘటనలు అత్యంత ప్రధానమైనవి వాటి ప్రభావం దేశ చరిత్రలో దీర్ఘకాలం నిలిచి వుంటుంది కనుక, కలంతోనూ, నోటితోనూ ప్రదర్శనలతోనూ కేరళలో కేంద్రం జోక్యం అనే దుర్గాన్ని ఎదుర్కోండి. ప్రజాతంత్ర పద్ధతులను కాపాడండి" అని నిన్న యిక్కడ జరిగిన గొప్ప బహిరంగసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు ఆంధ్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు

నిన్న సాయంత్రం గుంటూరులోని స్వరాజ్య మైదానంలో కట్టిన మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ కె.పత్తి నాగయ్యగారధ్యక్షతన కేరళలోని ప్రతిపక్షాల చర్యలను నిరసిస్తూనూ, శ్రీ నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని బలపరుస్తూనూ 15 వేలమందితో గొప్ప బహిరంగసభ జరిగింది

సభలో భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు, ప్రముఖ న్యాయవాది శ్రీ జి నారాయణరావుగారు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కేసులపల్లి శ్రీకృష్ణగారు వుపన్యసించారు

సభకు సుమారు 2500 మందితో వుపస్థితులయ్యారు "కేరళ ప్రభుత్వం కర్తవ్యాలు", "కేరళలో కేంద్ర ప్రభుత్వం జోక్యం నిరసించాలి", "కేరళలో ప్రతిపక్షాల చర్యలను ఖండించాలి", "రాజ్యాంగాన్ని అందరికీ సమానంగా కాపాడుతీయాలి", "ప్రజాస్వామ్యం కాపాడుకోవాలి" మొదలగు నినాదాలతో 3 గంటలపాటు పూర్తిగంపు జరిగింది

సభలో శ్రీ బసవపున్నయ్యగారు యిలా ప్రసంగించారు.

"నేను యీ భవ్య కేరళ రాష్ట్రానికి జాతీయపార్టు పక్షాన ఏమిటి కేరళలో జరుగుతున్నది? ఎందుకీ వుద్యమం? అనేది మనం చూడాలి. కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి రాకపూర్వం 10 సంవత్సరాలు కేరళలో కాంగ్రెస్, పి.యస్.పి రాష్ట్రపతి పాలనను అనేకసార్లు ఆ రాష్ట్ర ప్రజలు చవిచూచారు అటూఇటూ ఎటు తిరగేసి కొట్టి చూచినా వోటిమోత మ్రోగింది వారిపాలన మొన్నటి ఎన్నికలలో కమ్యూనిస్టుల ప్రభుత్వాన్ని ఎన్నుకొన్నారు. ఇంతకాలం, సుమారు 24 సంవత్సరాలు మన పార్టీకూడా ఆ రాష్ట్రంలో అధికారంలో వుండలేకపోయింది. అసలీ ప్రభుత్వాన్ని ఏర్పరిచే ముందు దీన్ని రానివ్వాలా? అక్కరలేదా? అని చాలా మంది కేంద్రంలోని పెద్దలు ఆలోచించారు 2 వోట్ల మెజార్టీతో యిదెంత కాలం వుంటుందిలే అని నిశ్చయం చేసికొని ఏర్పరచనివ్వాలని. స్వయిక్లో కూలద్రోసినట్లు యీ కేరళ ప్రభుత్వాన్ని కూడా కూలుస్తామని అనాడు పత్రికల్కు విమర్శలు బహిరంగంగా ప్రకటించారు ఈనాడు ప్రజాసామిష్టు నాయకుడనని చెప్పకుంటూ, ఒప్పుకు కాంగ్రెసు నాయకుడునని, మరొకప్పుడు మరొకరకంగానూ, బహుశా అవకాశముంటే యీ ముంగు కమ్యూనిస్టుగానా చెప్పగలిగిన నీతి నిజాయితీ లేని పెద్ద మనిషి పట్టంతానుపిల్లె వారికి వంతపాడుతున్నాడు తాము తప్ప మరెవ్వరికీ పరిపాలించే హక్కు లేదనుకునే కాంగ్రెస్, ఆతరువాత స్వతంత్ర పార్టీ పార్టీ- వీరికి తోడయ్యారు తలా ఒకవారి యీ 2½ సంవత్సరాలలోనూ అనేక విఫల ప్రయత్నాలు దేశాన ప్రతి మంచిపనికీ వీరు వ్యతిరేకత చూపుతున్నారు ఆ ప్రభుత్వం మంచిపనులు చేస్తూ పూర్తిగా 5 సంవత్సరాలు గనుకవుంటే యిక శాశ్వతంగా తాము పరిపాలనకు రాజీనామా పత్రం గట్టేలా మొదలెట్టారు

కేరళ మంత్రులు ప్రతి మనుష్యుడు జాగ్రత్తగా పరిశీలించి న్యాయంగా పరిష్కరించుకున్నారు విద్యాబిల్లు, భూ సంస్కరణల చట్టం అట్టిదే

స్కూలు యజమానుల కమిషన్ పోలోందని కేళధిక్కులు, భూములు పోతున్నవని కాయరీ భూస్వాములు, యీ కాపరితనాగర్గాలు పడుతున్నారు పిచ్చి మరీ, కుల తత్వం రెచ్చగొట్టి అరాచక చర్యలతో బహుశా కార్యరూపం దాలిన విముక్తి యుద్ధమని చేసుపెట్టారు.

దీన్ని అరాచకం తీసుకునే ప్రధాని నెహ్రూకూడాఎన్నికలు జరపాలంటూ విజ్ఞప్తిచేస్తున్నారు ఈసూత్రం అందరికీ, అన్ని రాష్ట్రాలకూ వర్తింపజేస్తే నంబూద్రిపాద్ ప్రభుత్వానికి కూడా అభ్యంతరంలేదు కాని యిది కేరళలోని ప్రస్తుత ప్రభుత్వానికొక్కదానికే పరిమితం ఇదేమి న్యాయమో ఆలోచించండి!

పాకిస్థాన్, బ్రహ్మ, థాయిలాండ్ లాంటి దేశాలలో సైనికనియంతృత్వాలు వస్తున్నాయి ఇక భారతదేశంలోకూడ ప్రజాస్వామ్యం యిలాంటిరూపం తీసుకుంటే ఏ దశలో ఏ తీరుగా తయారవుతుందో చెప్పలేనట్లుగా తయారవుతుంది.

పంజాబ్ లో 18 వేలమంది రైతాంగం అధికపన్నులకు వ్యతిరేకంగా పైళ్ళకాళ్ళకు గ్రామగ్రామాలా తీవ్ర నిర్బంధవిధానంపెట్టి బాగా రక్తపాతం పలుకు గురిచేశారు మరి కేరళలోనో! యింత ఆందోళనచేసి బాధ్యుల్ని పట్టుకోకుండా, పాలనాయంత్రాంగ పదలుకుండా, మరాయితే ఒక బారామా 15 రోజులో వైనం విధించడం తప్ప, మరొకశిక్ష లేదు. పంజాబ్ లాగా కేరళలో ప్రభుత్వ నిర్బంధ విధానం ప్రయోగపెట్టి వుంటే యీ బాటికి ఆ ఉద్యమమూ, ఉద్యమకారులూ ఎక్కడుండేవారో? 'విడ్డూ' సంపాదకులన్నట్లు యిదిగూడా యుద్ధంలో ఎదురొడ్డినట్లు నెహ్రూగారి కండ్లకు పంజాబ్ పోరాటం ఒకరకంగానూ, కేరళపోరాటం మరొకరకంగానూ కన్పిస్తోందిమరి.

కేరళప్రభుత్వం ఇంతవరకు ఒక్క విషయంలోకూడా రాజ్యాంగ వ్యతిరేకమైన పని చేయలేదు చట్టవిరుద్ధకార్యం అంతకంటే చేయలేదు యీ అలాంటిదాన్ని చట్టవిరుద్ధంగానూ, రాజ్యాంగ విరుద్ధంగానూ, రద్దు చేయబూనినట్టుగా ఎవరికి చెప్పగలరు వ్యతిరేకులు, ఎవరికి రాజ్యాంగంపై నమ్మకం లేదో, ఎవరికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదో ఎరికలించండి ఈ పద్ధతి నిజంగా లోగ పాగిపే, అది కాంగ్రెసుకుతప్పక క్షేమకరం పరిణమిస్తుంది. ఆ రకంగానే ఒరిస్సా, పంజాబ్, ఆంధ్రలలోకూడా ఎన్నికలు ఎందుకు జరుపరు?

పార్లమెంటరీ ప్రజాస్వామ్యమీద నిజంగా నమ్మకం వుంటే కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే మూడికి 51 మందికి పైగా ప్రజల అభిమానం పొందగలమనే ధైర్యం మాకుంటే మా యీ కార్యక్రమాన్ని ప్రక్కదోవకు మళ్లపోలనే దుర్బుద్ధితోనే కాంగ్రెస్ పెద్దలు కొందరు యిలాంటి చర్యలు ప్రోత్సహిస్తున్నారు.

దేశ భవిష్యత్తుకే సంబంధించినది కేరళ సమస్య

ఈ సమస్య ఒక కమ్యూనిస్టుపార్టీకీ, కేరళ ప్రభుత్వానికీ సంబంధించినదే కాదు. దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలా లేదా అనేదే సమస్య యిది కేవలం పురోగమనం, సమాఖ్యవిధానాలు వీటన్నింటికీ చెందిన సమస్య యిది దేశము కమ్యూనిజం కొరకు ఈ దేశంలో 25 సంవత్సరాల నుండి కృషిచేస్తున్నాం. యిక ముందు కూడా కృషిచేస్తాం. ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం ఒకప్పుడు గెల్చినా, ఇంకొకప్పుడు ఓడినా ప్రజే పీ మాకు ఓటువేస్తున్నారు పెరుగుతున్నారేతప్ప తరగటంలేదు గెలిచినా ఓడినా మేము ప్రజల్లో పనిచేస్తుంటాం చరిత్ర చెబుతున్న సత్యమిది ఈనాడు శ్రీ గాడ్గిల్, శ్రీ రాజగోపాలాచారి, శ్రీ దేశముఖ్ లాంటి అనేకమంది ప్రముఖులు కేరళలో జోక్యం చేసుకొని రాజ్యాంగాన్ని కాలరాయ వద్దంటున్నారు రాజ్యాంగ రెండు వారాల్లోనూ మన దేశంలో జరుగబోతున్న ఘటనలు చాలా దీర్ఘ చరిత్ర కలిగివుంటాయి ఎవరికైనా చివరికి తాము కలంతోనో, నోటితోనూ, ప్రదర్శనలతోనూ 'కేరళలో కేంద్రం జోక్యం' అనే అన్యాయాన్ని, దుర్గాన్ని ఎదుర్కొని ప్రజాతంత్ర పద్ధతులను కాపాడుకోవాలని మాత్రమే మా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను" అన్నారు

ఉపన్యాసం సాగుతున్నకొద్దీ పుష్కలధ్వనులు మారుమ్రోగాయి

శ్రీ నారాయణరావుగారి ఉపన్యాసం

తరువాత ప్రముఖ న్యాయవాది శ్రీ జి నారాయణరావుగారు రాజ్యాంగాన్ని గూర్చి వివరించారు "భారత ప్రజలు క్రామకొన్న చట్టం యీ రాజ్యాంగం 14 వ అర్టికిల్ ప్రకారము ప్రధానమంత్రి పార్టీ పక్షపాతిగా వుండకుండా ప్రధానన్యాయమూర్తిగా వ్యవహరించాలి అయిన ఏమి చెబితే రాష్ట్రపతి ఆ చర్య తీసికోవాలి అలా అట్టి వారు ప్రధానిగావున్న శ్రీ నెహ్రూ కూడా జాగ్రత్తగా వుండాలి

అలాగే రాజ్యాంగం 355,356 అర్టికిల్స్ప్రకారం దేశంలో ఏ రాష్ట్రంలోనైనా చట్టప్రకారం తీసుకోవలసిన చర్యల పోరాటాన్నిగాని, మరే దోషంలేనిగాని అణచలేకపోతే అప్పుడుమాత్రమే రాష్ట్రపతి పాలన ప్రకటపెట్టవచ్చు కేరళలో అట్టిపరిస్థితులేవీలేదు. ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారము 2,18 ఆర్టికిల్ మరొకటి దోషులారాదు ఉదాహరణకు ఈనుటూలాలో 20 వేలమంది బయలుదేరి మూకదబ్బులేయా" అని వున్న వారిని కట్టి దోషులుగా చేసి శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వం చూస్తూ వూరుకుంటుందా? అటువంటప్పుడు కేంద్రం మాత్రం సహకారం చేయదా? మరి కేరళలోనో! ఆందోళనకు, దోషులకు సేవారికి కేంద్రం సహాయపడుతోంది. బస్సులు, కారులలాంటి ప్రజల ఆస్తిని కేరళ ఉద్యమకారులు దోచుకొంటూ, ధ్వంసం చేస్తుంటే, దాన్ని ప్రజా వెల్లువగా చిత్రించడం అన్యాయం" అన్నారు

తర్వాత అధ్యక్షులు "కేరళ ప్రభుత్వాన్ని బలపరుస్తూనూ కేరళలో కేంద్రం జోక్యాన్ని నిరసిస్తూనూ, అక్కడ ప్రతిపక్షాలు సాగిస్తున్న ఆ దోషనను ఖండిస్తూనూ ప్రకటన పెట్టిన తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు

'కేంద్రం జోక్యం చేసుకోక తప్పని పరిస్థితి కల్గిస్తాం'

మద్రాసులో శ్రీ తానుపిళ్లై బెదరింపు

మద్రాసు, జూలై 23

"కేరళప్రభుత్వం రాజ్యాంగచట్టాన్ని ఉల్లంఘించిందన్న కారణంతో వైస్వాంటనే కేంద్రం జోక్యం చేసుకోవాలి, లేదా కొద్ది రోజుల్లో కేరళ ప్రభుత్వాన్ని స్తంభింపజేసి ఆ విధంగానైనా కేంద్రం జోక్యం చేసుకోవలసిన పరిస్థితి మేముకల్పిస్తాం"అని కేరళక్షేత్ర సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ పట్టం తానుపిళ్లై నిన్న గోఖలే హాలులో మాట్లాడుతూ అన్నారు.

రాజ్యాంగచట్టంలో 356 నిబంధన క్రింద రాష్ట్రపతి వెంటనే తగుచర్య తీసుకోవాలని ఆయన అన్నారు "జనరల్ ఎన్నికలలో గెల్చాయని పార్టీ అధికారంలోకి వెళ్ళినతరువాత దాని యిష్టంవచ్చినట్టుచేయడానికి రాజ్యాంగ చట్టంలో ఏమీ నిబంధనలేదు. దుష్పరిపాలన చేయడానికీనిబంధనలేదు. అంతేకాక రాజ్యాంగచట్టం ప్రకారం రాష్ట్రప్రభుత్వాలు సరిచేయటట్టు కేంద్ర ప్రభుత్వం తగుచర్య తీసుకోవాల్సిన బాధ్యత ఉంది" అని తానుపిళ్లై అన్నారు.

తాను ఈ మాటలంటున్నానంటే దానిఅర్థం ప్రధానిని, ఇతర కేంద్ర మంత్రులను ఖండించుకుంటున్నట్లుగా భావించరాదని అన్నారు. ఇటువంటి సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వాని కెదురయ్యే చిక్కులు, సమస్యలు తాను గ్రహించగలనని అన్నారు. కాని ఎంతకాలం కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం క్రింద అరక్షిత పరిస్థితులలో ప్రజలను బ్రతికి వుంటారు అని అన్నారు "కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కోపపాంచనిస్తే కేరళలో ప్రజాస్వామ్యం నాశనమవుతుందేమోనాక, కేరళంతటా తీవ్ర పరిణామాలు ఏర్పడతాయి. అందుచేత కేంద్ర ప్రభుత్వం ఎట్టి జాగు చేయకుండా ఒక నిశ్చయానికి వచ్చి కేరళలో జోక్యం చేసుకోవాలి అని అన్నారు.

"కేంద్రం జోక్యం చేసుకోకపోవచ్చు, అటువంటి పరిస్థితిలో ఏమి చేస్తానని కొందరు నన్ను అడిగారు కాని కొద్ది రోజుల్లో కేంద్రం జోక్యం చేసుకోకతప్పదు. శ్రీ నంబూద్రిపాద్ గద్దెనుండి దిగేవరకు మేము ఆందోళన పాటిస్తాం. ఆ తరువాత ఏమి జరుగుతుందో మేము చెప్పలేము కేరళప్రభుత్వం పని చేయకుండా స్తంభింపజేయటట్టు చేస్తాం. అప్పుడైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోకతప్పదు అయితే కేరళ ప్రభుత్వం రాజ్యాంగ చట్టాన్ని ఉల్లంఘించిందన్న కారణంతోను, దుష్పరిపాలన చేస్తుందన్న కారణంతోను కేంద్రం జోక్యం కలుగకపోతే మా అభిమతం"అని తానుపిళ్లై మాట్లాడుతున్న ఈ సభలో పలువురు వక్తలూ కేరళ ప్రభుత్వాన్ని బలపరుస్తూ కొంతసేపు నినాదాలు యిచ్చారు.

జంటనగరాల్లో చౌకడిపోలు

శ్రీ మహేంద్ర ప్రకటన

హైదరాబాద్, జూలై 20

హైదరాబాద్ సికింద్రాబాద్ జంటనగరాలలో 52 చౌకడిపోలు నెలకొల్పనున్నామని ప్రభుత్వం చేసిన ప్రకటనపై హైదరాబాద్ నగర కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ కె ఎల్. మహేంద్ర వ్యాఖ్యానిస్తూ నెలకు 150 ఆదాయం లాభాన్నిస్తున్న సుమారు 12 లక్షలకుండికి 52 చౌకడిపోలు ఎంతకూ త్రిమూర్తులపోలేవన్నారు ఈ చౌకడిపోలలో ఇచ్చేబియ్యం లెక్కకడితే వారానికి తిరుగుకుంటికి అర్థశేరు చొప్పున మాత్రమే లభ్యమవుతుందన్నారు. ఇప్పటి రూపాయికి 2½ శేర్ల చొప్పున బియ్యం అమ్మగలరనీ, ప్రతి 500 కుటుంబాలకు ఒక చౌకడిపో చొప్పున నెలకొల్పాలనీ, మనిషికి వారానికి 2½ శేర్లు యివ్వడానికిబదులుగా బియ్యం నిల్వ చేయాలనీ ఆయన కోరారు

పంచదారను అమ్మాయిషీ చేయడానికి అఖిలపక్ష కమిటీలను నియమించాలన్నారు

ప్రజలందరు తగు ఆందోళన చేసి ప్రభుత్వం వివిధగా చౌకధరాదాలు తెరిపించుట్లు, లాభాన్నిచ్చు పనులను స్వేచ్ఛ యివ్వకుండా చేసేటట్లు చూడాలన్నారు.

శంకర్‌కు గోవిందన్ నాయర్ సమాధానం

తిరువనంతపురం, జూలై 22

"కేరళలో, మంత్రిమండలి ద్వారా సమస్యలను పరిష్కరించుకొనే పద్ధతిని తిరస్కరించింది, కేంద్రం జోక్యం చేసుకోవడమొక్కటే తరుణ పరిష్కారమైన విధానమని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తుట్టుతుడుకు వ్యక్తంచేశాడు" అని శ్రీ శంకర్ నిన్న చేసిన పత్రికా ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ కేరళ ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్ అన్నారు

శ్రీ గోవిందన్ నాయర్ ఇంకా ఇలా వ్యాఖ్యానించారు

"కేంద్రంలో కాంగ్రెసు అధికారంలో వుంది. కాని కేరళలో లేదు అందువల్ల నియంతృత్వము, నిరంకుశత్వము మొదలగు పెద్ద పెద్ద కబుర్లు చెప్పి, కేరళ కాంగ్రెసు, ప్రజలచే ఎన్నికయిన ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వంచేత తొలగింపజేయాలని తీవ్రంగా కృషిచేస్తున్నది అంటే, కాంగ్రెసేతర ప్రభుత్వ పాలనను కాపాడుకోవటానికి సహించనని, ప్రజలు కాంగ్రెసుకు అధికారం కట్టపెట్టకపోతే ప్రజాభిప్రాయాన్ని కూడా కాదుకాముఖాతరు చేసేదిలేదని శ్రీశంకర్ స్పష్టంగా చెప్పకున్నాడన్న మాట. రాష్ట్రపతి పాలన ఒకేపార్టీ పాలన కెలకోల్పాలని కాంగ్రెసు సంకల్పం. అందువల్లనే కేరళలో అధిక సంఖ్యాకులు యీ కాంగ్రెసు ఎత్తుగడలను తీవ్రనిరసన తెలియజేశారు

నేడు ప్రజాతంత్ర పద్ధతులైన భారత ప్రజల నియంతృత్వ శక్తులను వ్యతిరేకంగా సాగించే నిజమైన పోరాటమేదంటే, కేరళలో ప్రజాతంత్ర యంత్రాంగా ఎన్నికయిన ప్రభుత్వాన్ని జాగ్రత్తగా నూ, కేంద్రప్రభుత్వం జోక్యంతోనూ కూలదోయడానికి కాంగ్రెసుపార్టీ అవలంబిస్తున్న ఎత్తుగడలను వ్యతిరేకంగా సాగుతున్న పోరాటమే" అని అన్నారు.

పోలెండు జాతీయ దినోత్సవం

వార్సా, జూలై 22

ఈనెల 22 వ తేదీ పోలెండు జాతీయ విముక్తి ఉత్సవ దినం పదిహేనేళ్ళ క్రితం సరిగ్గా ఇదేరోజున పోలెండు దేశభక్తియుత ప్రజానీకం, సోవియట్ సేన సహాయంతో జాతీయవాదుల దురాక్రమణనుండి విముక్తిని సాధించారు తదనంతరం ప్రజారిపబ్లిక్‌ని ఏర్పరచుకున్నారు

మూడుకోట్ల పోలెండు ప్రజలు నేడు మహోత్సాహంతో పండుగ చేసుకున్నారు సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ ఈరోజున వార్సాలో ఉండడం వారికి మరింత సంతోషకారణమయింది.

కొద్దికాలక్రితమే మరుపటిపోలెండు స్థానంలో సోషలిస్టుపాలకులు, జాతీయ వ్యతిరేకులతో కూడిన నూతన పోలెండును నిర్మించడమూ, కొద్ద అభివృద్ధిపొందిన పారిశ్రామికదేశాల్లో ఒకటిగా దానిని రూపొందించడమూ, అంతా సులభంగా జరిగిపోయిన పనేమీ కాదు.

ఈ పదిహేనేళ్ళలోనూ పోలెండు అపారంగా పెట్టుబడులు పెట్టి, అనంత దీక్షతో పారిశ్రామికీకరణను కొనసాగించవలసివచ్చింది.

ఈనాడు, తలసరి ఉత్పత్తి దృష్ట్యా చూస్తే పోలెండు పారిశ్రామికస్థోమతి, మధ్యరకపు స్థాయికన్న ఎంతో అధికంగా ఉంది ఈ లెక్కనను పారిశ్రామిక ఉత్పత్తి 187 కిలోగ్రాములు, విద్యుచ్ఛక్తి 748 కిలోవాట్లు, బొగ్గు 8,428 కిలోగ్రాములు ఉత్పత్తి అవుతూంది కేవలపోలెండు ఉత్పత్తిస్థానాని బట్టిచూస్తే దేశం ఇంకా ఎంతో అభివృద్ధిపొందేందుకు అవకాశాలున్నాయి

1959-65 అభివృద్ధి ప్రణాళికను పోలెండు ప్రభుత్వం ఇటీవలనే విడుదలయించింది పారిశ్రామికరంగంలో 80 శాతం, వ్యవసాయరంగంలో 80 శాతం అభివృద్ధిని, 40 లక్షల నివాస వసతులు నిర్మాణాన్ని, కార్మికుల, ఉద్యోగుల, రైతుల రాబడులలో 3 వ వంతు పెంపుదలను, సాధించడం ఈ ప్రణాళిక లక్ష్యం

ఈనాటి జాతీయ దినోత్సవం సందర్భంలో పోలెండులో వివిధ తర్గాలవారు భారత, పోలెండు దేశాల పరస్పర గౌరవ మైత్రిని తలచుకొని సంతోషిస్తున్నారు 1955 లో భారత ప్రధాని నెహ్రూ పోలెండు రాకడనూ, 1957 లో పోలెండు ప్రధాని జోసఫ్ సిరాంకివిచ్ భారతదేశ సందర్శనా, ఉభయ దేశాల సన్నిహితాలను మరింత పెంపొందించేందుకు సహకరించాయి.

ఉభయ దేశాలమధ్య కర్షకం ఎంతో అభివృద్ధి పొందింది భారతదేశంనుండి మండి ఇనుమును ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశాలలో పోలెండు ఒకటి అధ్రకం, తోళ్ళు, మసాలా దినుసులు, కొబ్బరికాయలు, రేయాన్ నెయిలయిన జాబితాలూడా భారతదేశం నుండి పెద్ద ఎత్తున పోలెండు దిగుమతి చేసుకుంటూంది భారత పారిశ్రామిక అభివృద్ధికి కావలసిన పారిశ్రామిక సరకులను పోలెండు దిగుమతి చేస్తూంది

హైద్రాబాద్‌లో వైద్య ఉన్నత విద్యా సౌకర్యాలు

హైద్రాబాదు, జూలై 28

హైద్రాబాదులో వైద్యంలో పోస్ట్ గ్రాడుయేట్ తరగతులను ఏర్పాటు చేయడానికై రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి పి కర్మార్కర్ నేడు చెప్పడంజరిగింది.

ఉస్మానియా వైద్య కళాశాలలో నర్సింగులో బి యస్ సి తరగతులు, ప్రారంభోత్సవం జరపడంతో పాటు కర్మార్కర్ ఇక్కడ నర్సింగ్ కళాశాలకు శంఖుస్థాపనకూడ చేశారు.

దేశంలో వైద్యుల అవసరమెంతో వున్నది కాబట్టి వైద్య కళాశాలల్లో సీట్లను పెంచేవిషయం కేంద్రప్రభుత్వం పానుభూతితో ఆలోచిస్తుందని హామీ యిచ్చారు

వైద్యరంగంలో ప్రశంసనీయమైన కృషిచేసినందుకు ఆంధ్రప్రభుత్వాన్ని మంత్రి అభినందించారు

సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నర్సింగువృత్తి ఆంధ్రప్రదేశ్‌లోని యువతులను ఆకర్షించడంకు విచారం వెలిబుచ్చారు ఇందువల్ల ఆసుపత్రులలో కేరళ రాష్ట్రానికి చెందిన యువతులను నర్సులుగా నియమించవలసి వస్తున్నదని అన్నారు

కేంద్రమంత్రి, ముఖ్యమంత్రికి స్వాగతం చెప్తూనూ, వైద్యకళాశాల డైరెక్టరు డాక్టరు కె యస్ రావు ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 5 వందల నర్సులున్నారనీ, ఇంకా కనీసం 5 వందల మందైనా అవసరమన్నారనీ అన్నారు

ప్రతి రోజు మంచి ప్రజలకు నీడగా ఒక నర్సు, ఒక మంత్రసాని అవసరమని, మూడవ పంచవర్ష ప్రణాళికాలంలో మన రాష్ట్రానికి 4 వేలమంది నర్సుల అవసరముంటుందని తాను చెప్పారు.

ప్రస్తుతం ప్రారంభించబడిన వి యస్ పి (బర్సీ) కోర్సు భారత-అమెరికా సహకార పథకంలో భాగమని కొల్లడించారు. (వి వి)

